

ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

శ్రీ సాయి సుదర్శన గీత

తృతీయ అధ్యాయము — కర్మ యోగము

(1) (11-09; పదమూడవ రోజు)

| | |
|---|---|
| 1. | ఈశ నమోస్తు పరమేశ నమోస్తు - సాంబశివ భువన భవనాంతర ప్రభంజనాయ<br>నృత్యన్ నటశేఖరాయ, సుస్థిర నివాసాయ - శుభప్రదాయ భవతారకాయ, జ్యోతిర్లింగాయ<br>త్రిలోచనాయ, పత్రిపురీశాయ - నమోస్తు నమోస్తు నమోస్తు పదపదం నమోస్తు...! |
| 2. | నీలగళాయ, గగనాయ, నిరుపమానాయ - ఆర్తానార్త పరిపాలకాయ భవతారకాయ<br>నమోస్తు నమోస్తు శిరిడి పురీశాయ నమోస్తు - శుభకరాయ సుస్థిరాయ శుభప్రదాయ నమోస్తు..! |
| 3. | సుగుణ సుకృతాయ ఓంకార శ్రీకార శుభలోచనాయ - ఫాలాక్షాయ శ్రీనిలయాయ<br>కపోల కపాల కల్లోలిత కందర్పాయ - చూలితాయ పాలితాయ కందర్పదళనాయ<br>కైలాసవాసాయ మోక్షప్రదాయ దక్షాయ రక్షితాయ భవస్వరూపాయ భక్తభువనైక పూజితాయ<br>నమో నమో జగన్నాథాయ, శిరిడి నాథాయ - శివశంకరాయ భయంకరాయ నమోస్తు నమోస్తు.! |

| | |
|---|---|
| 4. | కనకన ననుగన సమయమున రక్షింతు క్షమింతు గాదే<br>రక్తేది భుక్తేది భక్తేది నీకు, రమించ రమాకాంతునిలో, నీకిత్తు నదివత్తు....! |
| 5. | పాలింతు నాలింతు పరమేశుడనై నేను - నర్తింతు వర్తింతు పత్రీశుడై నేను<br>నాదాల రవళింతు వేదాల పలికింతు - సర్వేశుడను నేను సర్వుడను నేను....! |
| 6. | ఆడింతు ఓడింతు పాలింతు ప్రభువునై పరమేశుడను నేను ..నాదాల నేను వేదాల నేను<br>ధర్మపాదాల నేను..నవ్వును పువ్వును సాగరగర్భాంతరమును, నభోవనాంతరమును నేను<br>నాడింతు నడిపింతు నను చేరలేవా? నేనేడ? నీవేడ? పరుగేల? పడకు మాయలో....! |

(2) (12-09; పద్నాలుగవ రోజు)

| | |
|---|---|
| 7. | తల్లినై చెప్పితి తరియించ గలవంటి - తండ్రినై దండించి బాగోగు నేర్పితి<br>సఖుడినై బ్రతిమాలి నీ సఖ్యతను కోరితి - నీ మనసులో దూరితి మంచినే చెప్పితిని....! |
| 8. | వినిపించుకోవేల విసుగు నే చెందితి - భగవంతు కూడ బ్రతిమాలి చెప్పితి<br>ఇంక నీ బ్రతుకు బాగేడదయ్యా - భాగ్యంబునే విడువు బాధితులను ఓదార్చు....! |
| 9. | అన్నార్తులకు ఇంత అన్నమే వెయ్యంగలేవా - దుఃఖార్తుల బాధలు మరి తీర్చ లేవా..? |
| 10. | ఓర్పుకన్న మిన్న ధరణిన ఏమున్నదన్నా ఒకరికున్న మనకొరుగునది లేదు<br>మనకున్నవేవో  మనవద్దనున్నవి - మనకు లేదేదో అవి మనవి కాదు....! |
| 11. | ఒకరికి ఉన్నదని ఏడ్వ ఒక కన్ను పోవు - మనకు లేదని ఏడ్వ మరొకటి పోవు<br>అదిపోవు ఇదిపోవు మరిపోవు మతిపోవు - ఆపైన నువు మరి ననుసేర పోవు |
| 12. | అహం బ్రహ్మ అనుకొని ఆనందించిన గాని - తక్కిన ప్రపంచం త్వంశుంతా అనుకోకు<br>అహం విడిచి బతుకు అహం అన్న మనిషల్లా బుగ్గయ్యి మిగిలాడు<br>భగ్గుమన్నా కాని బ్రతిమాలి చెప్తున్నా భక్త, నీ కన్నీరు మరి చూడలేక !<br>ఏడేడు బంధాల బంధమున్నాదోయి భవజలధి దాటింప బ్రతిమాలుతానోయి....! |
| 13. | ఛేధించు బంధాలు చేరుచేరు నను - నీ చింతలను దీర్ప సర్వ వ్యాపిని నేను<br>సర్వమయుడను నేను భక్తుల కోర్కెల దీర్పగా బానిసగా మారేను....! |
| 14. | ఏటేటి నీతులో  నే చెప్పినానని, చీటికి, మాటికి చికాకు పడనేల<br>శిరిడిలోనే లేను సర్వవ్యాపియై యున్నాను నీ మనసు మూలలో నేవున్న దాగి యుంటి,<br>ఏదేది అనకు ననుచేరు ఆ పలుకు, ఇది సత్యమయ్య....! |
| 15. | దాచేటి గుర్తులు పట్టనా నా పట్టులు పుట్టుకతో వచ్చిన గుట్టులన్ని మాయ<br>పారిపోవునే గాని ననుదాటి పారిపోలేవు నీ మనసు మంచిగా మలచుకో మరిలేడు మిత్రుండు...! |

| | |
|---|---|
| 16. | కుళ్ళు గుమ్మడివై కుళ్ళిపోనేల నీ మనసు నీకు శత్రువై నిలుచు<br>సుఖమన్న సంతోషమన్న బాధలన్న అది నీ మనసు భావంబే....! |
| 17. | భవబంధముల వీడు, బతుకు మంచిగా మలచుకో అడుగడుగు బంధాల నీ కడ్డు దగిలినా<br>అడిగినా తీర్చేటి నీ అండ నేనున్న భక్తా నీ కన్నీరు మరి చూడలేక బతిమాలి చెప్తున్నా<br>భంగపడి అంటున్న భాష కాదు నాకు, నీ భావమే ముఖ్యంమ్ము....! |
| 18. | వెంకన్న, రంగన్న, ఈశన్న, ఏసన్న, ఆరవ అమ్మోళ్లు, తెలుగు అండాళమ్మ<br>అల్లా, ముల్లా అందరొకటేను సంవర్తినై నేను మిము సరిచూచుచుంటిని....! |
| 19. | నా పదమంటనే నీకు పొద్దేల లేదు చాలాయితివా తండ్రి నన్ను కనచేయ....! |
| 20. | అశ్శరభ దశ్శరభ శరభ దశ్శరభ భద్రుండనై వీరభద్రుండనై, ప్రళయకాలము నాటి ప్రళయరుద్రుండనై -<br>తాండవనృత్యాల జరిపి పట్టేటి దేవుండ నేనైతే ..పట్టునా ఈ గతి మట్టుపెట్టనా నేను... ? |
| 21. | కరిగించు మాటలా, లాలించు పాటలా మంచిగా చెప్పేటి సాయినై అన్ని రూపాలన్నీ నావే అన్నా<br>పలికింతు నొక్కొక్క రూపులో రాగాలు నను దెలుసు కోలేవా నా భక్తుండ ! నేను నీ సాయినాథుండ....! |
| 22. | ఒక్కొక్క కాలాన ఒక్కొక్క రుపునై - శిక్షించు దేముండ నయ్యాను భక్తులకు బానిసై నిలిచేటి<br>శ్రీసాయినాథుండ నయ్యా - భక్తుని కన్నీరు భగవంతు డేనాడు చూడనే లేడు....! |
| 23. | ఆద్యంతమైన నా అడుగులే నమ్ము - నను నమ్మే వాడు చెడిపోలేదు<br>శ్రీశిరిడి వాసుండ నీ సాయినాథుండ - భక్తుల భారములు మోసే నీ నాథుండ....! |
| 24. | నాచేత పలికించి నీ చేత రాయించిన ఈ గీత మీచేత బంధములు దాటించు బ్రహ్మరాతను మార్చు<br>సాయిపదము చేరి సాధించు భక్తి చేధించు బంధాలు నీకు నేనున్న,<br>నాకన్న ఇంకెవరు మిన్న నా భక్త బంగారు కొండ....! |
| 25. | పద పద కదిలి పదములు శిరిడి పలికింతము పలికింతుము స్వామి చరిత అమృతగాన<br>సుధారస గుళిక..కాంచుము కాంచుము దివ్య కాంతులను వెదజల్లు<br>నా కన్నులన్ కరిగిపోవు నీ దురిత దుశ్చరిత్ర....! |
| 26. | పాడేటి పాటలు సాయిపై నిలుపు చేసేటి భజనలు నీ స్వామిపై నిలుపు, కనిపించు ప్రతి అడుగు స్వామినే<br>తలపు - నీ కలలో నేను, కళ్ళలో నేనై, మంచిలో మనసులో పూర్ణచంద్రుడై<br>రాత్రి పగలులో దినకరుండనై నిలిచి - ప్రకృతి నడుగడుగు శ్రీ సాయిమయమై తోచు....! |
| 27. | తరియించు నీబ్రతుకు తరుణమై తోప నిన్ను నీవే మరచి, నీవు నాలో కలసి ఐక్యమైపోదాము<br>ఆనందజ్యోతిగా మింతి తారకనై వెలుగగ సేతును వెరపేల నీకు, మెరుపులా పరిగెత్తి పదమంటానోయి.! |

| | |
|---|---|
| 28. | నూటికి ఒక్కజన్మ పరమోత్తమమైన ఈ మనుజ జన్మ మది కనగ నేర్తువే? వెనకటికి పోనేర్తువే?<br>పాపకర్మలన్ పడి నలిగి నొచ్చెదవో గద - అన్నన్నా ఏ అసుర జన్మో పశుజన్మో....! |
| 29. | ఆపైని పరితపింపగా పనిలేదు - నా పలుకు వినిన పదేపదే నీ జన్మల నెత్తక<br>చేరుదువే పరమపావన పథముల్ - మోక్షపదగామియై శ్రీపాదముల చెంత....! |
| 30. | సృష్టిని పరిపుష్టి చేయ ఉర్విని - సాయినాథుని గీత నాచరించితివేని<br>మరుజన్మ లేకుండుటయే గాక - నీ ముందటివారికిన్ కూరిమి నీతులు సెప్పనేర్తువు....! |
| 31. | పరుగులేటికి పాపపంకిలమందు పడిపోవునందుకా? ఆగాగు ఒక్క అరగడియ యైనన్<br>కాలచక్రమున పడి ధూళిలో కలతువో యని - గడియ గడియకు గొంతులు మార్చి వేషములు నేర్చి<br>ప్రతిక్షణ మొక పాఠముగ నేర్పించితి గీతా బోధనల్....! |
| 32. | నా మధుర మృదుమధుర వాక్కులు నీ చెవుల వ్రయ్యలు చేయవేమిరా ! నీ కనులకు కావరంబు నిండెనో?<br>నీ కర్మము తీరంగ లేదా? నాన్నాలించవే ..ఈ భువిని నను చేరక మోక్షమున్నదే...? |
| 33. | గడియ గడియకు గండంబున్న బ్రతుకు, బ్రతుకు మట్టి భాండమై నేల పాలు<br>గట్టిగ తగిలిన ఏ బండనైనా, అవురా నలకా ! ఎంతటి మిడిసిపాటో...? |
| 34. | ముందున్నది కానవు నీ యౌవన భోగభాగ్యము గాంచి గుండెలనిండా గాలిపేల్చునంతలో<br>నీ గర్వం బణుగునే..కన్నులు కానరాక కదలుట చేతకాక నీ కాయంబు<br>వణికి పలుకుట చేతకాక పదేపదే కర్మన్ దూరిపోదువే...? |
| 35. | కథల మరిచెప్పకు వింటి నే నీ తుంటరి బ్రతుకును, నే కాంచిన శతశతాధికమ్ములో<br>నీ ఒక్కడివే బోడిలింగమై నిలవంగ నేర్తునే నా పరిధిని....! |
| 36. | నే కనులెర్రజేసిన బుగ్గిన్ నీ బ్రతుకు మిగులు - పిడికెడు బూడిదైన నీ చేతికి అంటదే అన్నన్నా!<br>నీ నిరర్థకపు బ్రతుకులను కని - కంటతడి పెట్టక, కౌగిలింతునా...! |
| 37. | పునరపి జననం పునరపి మరణం అదే అచ్చ తెలుగులో నేచెప్పనా..?<br>కనులు విచ్చి కందువా - మనసున మెచ్చి విందువా....! |
| 38. | సత్యం శివం సుందరం — సుందరమైనది సత్యం - పలుకుము రక్ష — అదే నీకు నిత్యకృత్యం....! |
| 39. | చెప్పిన ఒక్క సద్గుణమైనన్ నీకున్నదే వెదికి చూడు ఏ ఒక్కటి లేకున్నన్ నిను చెప్పున కొట్టనా...? |
| 40. | నే చెప్పిన సుద్దులు చెవి పెట్టక బ్రతుకు బాంధము వ్రయ్యలు చేసుకొందువో ఏటికి..<br>వ్యధలు బాపుటకే కదా - చెప్పుచుంటి ఈ సాయిగీత....! |

| | |
|---|---|
| 41. | బాదరాయణ సంబంధీకుడవైన - నీ బంధమును త్రెంచగలేక బ్రతిమాలి, బామాలి చెప్తున్న<br>అన్నన్నా ! నా మాటలు వినక - ధరణిని మోక్షమున్నదే... ? |
| 42. | చీమగ, దోమగ నను తల్వలేవు, నల్లిగ, బల్లిగ నను పిల్వలేవు<br>చెట్టైనన్, చేమైనన్, చేతులెత్తి ప్రణామము చేయంగలేవు<br>కన్నులునిండ ననుచూడగ నీకిచ్చిన పావన జన్మ మరచి, వింతపశువై<br>అరుపులేలకో ! అన్నన్నా నను జేరక ధరణిన్ మోక్షమున్నదే....! |
| 43. | కన్నులు నీకిచ్చినది కమలాక్షుని చూచెదవని కరములు నీకిచ్చితి కమలాపతి నర్చింతువేమో?<br>నోరార శ్రీహరి తలపంగా నీ నోరు పావనమౌదే..అన్నన్నా వక్రమార్గముల దూరుట నీ కలవాటే కదా... ? |
| 44. | బుద్ధినిచ్చినది నీకు కుయుక్తులు పన్నుటకా?<br>నోరార సాయినాథున్ చేరంగ సుమధుర వాక్కులు పలకలేవో? |
| 45. | సుద్దిగ లేని నీ బ్రతుకు కన్నీట ముంచినన్ మున్నీట ముంచినన్.. నీ మూర్ఖపు మురికిన్ కని కలుషితమగునే<br>గంగ ! ఏమిరా మునగంగ,  నీ జీవితం పుట్టి మునగంగ నాడు పిల్చినన్ పల్కుట కిచ్చగింపవే |
| 46. | సక్రమమైన పలుకు సవ్యంబులైన అవయవంబులన్ చక్కటి నరజన్మ నిచ్చినందుకే సన్నుతి<br>సేయక నన్ను నవురా? దేముడే లేడనుచు నానా ప్రగల్భములు పలికి నన్నాడి పోతువే....! |
| 47. | ఏలా ప్రగల్భముల్ పలుక నీ నాలుక వ్రయ్యలుగా చీల్చుదు..నేనీ సాయిమాతనేగాక<br>ఆనాటి నరసింహుడనే డొక్కలు చీల్చగలన్, అసురు లేరటంచు హిరణ్యకశిపుడు నే కాదంచు<br>అదిరిపడబోనేల.. కావా నీవు అసురునికన్న పదిరెట్లు మిన్న పరికించి చూచినన్....! |
| 48. | నే నాటి నరసింహుడనై — ఈ క్షణమున - నీ అసుర గుణంబు అంతరింప నీ కుత్తుక బట్టి<br>నెత్తుటి ధారల త్రాగలేదని, నీవు ఆశ్చర్యంబు పొంద..<br>మీ పాప ముఖ విషధారలు నా గోటిన్ తాకిన చాలు... పది అవతారంబుల సరిపడ<br>ఆ మరకల నేల భరించవలెనని అన్నన్నా ! నిను అంటక యుంటి...! |
| 49. | ఆ కారణంబుననే నీ వచట నిల్చితివేమో ఆలోచించు యొక్క క్షణము మించినది యేమున్నది....! |
| 50. | తెరచిన నీ కన్నులలో నను గన కాంతిదీపికలు దీపింపగ నేర్పింతునే<br>రక్షణ నేనిత్తు నీ పాపపు బ్రతుకుల భక్షణ నాకేటి పో....! |
| 51. | శిష్టుల రక్షణయే గాక దుష్టులశిక్షించి, శిష్టుల చేసేటి బాధ్యత నాది కాదటో కాదందువా? అవునను, భువిని<br>నను చేరక మోక్షమున్నదే... ? |
| 52. | నీ కపటముల్, దుష్కపటముల్, నిందల్, రోషముల్, వేషముల్,<br>పాపముల్, కోపముల్, కామంబు, కామితంబుల్, రోగముల్,<br>భోగముల్ పడి చావకముందే ఘోరాగ్నికీలల మిడతబ్రతుకై మాడిపోవుదురేమో...! |

| | |
|---|---|
| 53. | నీవెక్కడ దాగినన్, భువనభువనాంతరంబుల్, నాకంటికి కనలేననుకొంటివా? నీ కపటపు బ్రతుకు మాను, నిష్కపటివై పుణ్యము నాశ్రయించి పురుషోక్తులనాడే పురుషోత్తముని చేరవే అన్నన్నా ! వేషములు వేయకు..నీ దిగంబర రూపము నాకు తెలియదా? నేను దత్త దిగంబరుడనే...? |
| 54. | గురువులకు గురుండ, జగత్ గురుండ..బ్రహ్మ, విష్ణు, మహేశ్వర — త్రిమూర్తుల<br>త్రివిధ గుణముల నేకరూపుండనే నేనెత్తినదే దత్తావతారమ్ము....! |
| 55. | జగత్ పావన మూర్తియై దశదిశలన్ చరింపచేసితి<br>వేదములు శునకములచే చదివించితి అన్నన్నా ఆ కుక్క కన్న నీ వధికుడవా?<br>నా జగత్ కారణ రూపంబు తెలుసుకున్న, నీ మదినిండిన మూఢత్వము<br>పటాపంచలు చేతు, శరణన్న నిన్ను అక్కున చేర్చుకొందు....! |
| 56. | మర్త్యగామిని, గురువునై ఇంతలు చెప్పితి ఇది విన్న పశువా ! నీవు మారకుండుట వింతకాదే...! |
| 57. | శిశువుల నాడే లాలించి పాలించి నామ సుధారస పానముల్ చేయించిన<br>మీరింతటి పయోముఖ కుంభములై నిలిచెడి వారా? మించిన దేమున్నది హరినామ స్మరణ అమృత ధారల<br>పీయూష పానంబుల్ సేయగా మీ తాపము తీర్చకుంటినా...? |
| 58. | చినుకు చినుకుకై పరితప్తహృదయుడైన మీ మానసతాపము తీర్చ ప్రేమామృతధారలై నిల్వనా?<br>నీ సాయిమాతనై పిలిచిన పలకనా..? ఏటికి జన్మ? ఇట్లేల వ్యర్థము చేసెదవేటికో?<br>సాయిగీతను వినక ధరణిని మోక్షమున్నదే...? |

(3) (14-09; పదహారవ రోజు)

| | |
|---|---|
| 59. | మమతను పెంచు ఎల్లప్పుడు - సమతను సర్వజీవులు చరించు<br>మంచిని పెంచుము మానవతకు - మరువంబులా పరిమళంబై సార్థకత నిల్పుగాదే....! |
| 60. | ఎవరు ఏదో చేసిరటంచు మరి ఎవరో ఏదేదో చెయ్యంబోనేర్తురని<br>మనంబున తెగ క్రుళ్ళి, కుటిల మతివై పరులకు కీడు వొనర్తు, ఔరా నీ జన్మ కిది పరమార్థమా...? |
| 61. | మన పూర్వపు కర్మలు దప్ప, నీ కీడు నెవరు చేయలేరు..మదిని కుటిల కులమతాల<br>కుళ్లుకు ఎరచేయకు ఆలోచనలు మాను ..అడుగడుగున అనుమానపు, అపనిందల కుళ్ళచు ద్రిగుళ్ళ<br>కుళ్ళంబొడిచే వేళ లోకమున్? నీవు కుళ్ళిన చాలదే....? |
| 62. | పళ్ళికిలింతువేల... పటాలున తన్నెద పలుకాకుల కలిసెద<br>పదేపదే చెప్ప చూసినన్ వినసేర్చవు, ఇది నీ కర్మంబే....! |
| 63. | నీ కర్మ కర్మంబై — నిను పరిమార్చునే గాని - ఏ లోకులు నీకు కీడున్ — చేయంగ లేరు<br>నీ ధర్మము చేయక — దప్పి చరింతు వేని నీ వేలే నీ కంటిని పొడుచును గాదే....! |

| | |
|---|---|
| 64. | బొద్దుఊడని నాటి నుండి — బొత్తమ్ములు పెట్టుదాక..పసివాడని పసిడి నవ్వుల పరమాత్మ దృష్టిని నీ ఉంటివో ! పరమాత్మునై నే నప్పుడు గాంచి పరవశించిన రూపము ఇదా మరి<br>చిన్నా ! వెర్రి నాగన్న ! ఆనాటి రూపము నే కన్న ఈనాటి మిన్నాగన్నా....! |
| 65. | మతం మాట మాటిమాటికీ తెచ్చెద వేల — యతి మతం అదేటికి<br>రెట్ట మతమది చూపకు -మతము ఒకటే మానవ మతము....! |
| 66. | మతంబులు మంత్రంబులు కులములు నీ ప్రాంతీయతలు లోతుగ గుంట త్రవ్వి కప్పెట్టి<br>గంట వాయించుకున్న గొంతున ఉరి బిగియుటయే గాక దేశదేశముల్ ఈ అంటు రోగము అంటి<br>అలమటించి అడుగడుగు కుత్తుకల్ కోసుక చచ్చుట ఖాయం....! |
| 67. | నీ కాయము కంటకములు గ్రుచ్చ — పంటన్ పలుగు రాయి పడ<br>ఏల రచ్చలకెక్కి రెచ్చగొట్టెదరు, నరుడివా అధమాధవుడవా...? |
| 68. | అర్థము గాక అడిగితి ననుకొంటివేమో - అలుసు నాడే తెలుసు నీవు అవగుణముల ఖనివని<br>అది అపస్వరముల వాణివని - లోకులకున్ కంటగింపు ఏల అవుదువు...? |
| 69. | నీ కపటపు మాటలు కట్టిపెట్టు వికటపురీతుల ప్రపంచపు గతుల్ తప్పింప<br>నీ గతిన్ నిర్గతి సేతు — నిలిచి నీతిగా ఓ నిముషం ఆలోచించుమా....! |
| 70. | దేవుడికైన దేవతలకైన కులమతముల - ఆపాదించనిదే కూడు గొంతు దిగదా..? నీ గూడును కూలగొట్ట<br>సిగ్గేటికి లేదురా? అది చిన్ననాడే పోయినదేమో పదే పదే చెప్పించుకొనక పరమాత్మను కూడుమా....! |
| 71. | గాసిలి పోతినే మీ చేతలు చూసి అడుగడుగున అడుగు నే చెప్పెద —<br>మీ బ్రతుకులను కులమంచు మతమంచు - కుత్తుకల్ కోసి పచ్చి నెత్తురు ధారలు త్రాగబోయెడి తరుణము<br>కని తరలి వచ్చితి మీ మధ్య తరుణ వయస్కుడనై....! |
| 72. | ముమ్మూర్తుల మూడు గుణంబుల ఏకత్రయ రూపంబున - నొప్పార ఏకరూపంబునై తరలి వచ్చితి నాడు<br>అన్నా — గుర్తుందా? ఇది విన్నావా? ఉన్నావేమో ఆనాడు, నీ వొక నరరూప రాక్షసుడవై.! |
| 73. | మీ ముందర నిలిచితి మనమందరము ఒక్కటంచు రయమున వచ్చినందుకే రాళ్లు రువ్విరి<br>మతమేలేని లోకరక్షకుండ, మీ యతి మతమున లోకకంటకులై నరరూప రాక్షసుల బోలిరే మీరు.! |
| 74. | నీరు నను తాకనీక, బిక్షకూడు తీయనీక ఏలికనై వచ్చినా, ఏ ఏరును ముట్టనీక<br>గ్రామంబున ఉండనీక, నన్నెవరును ముట్టనీక మీ ఖర జన్మంబులను బెరా !<br>మీరు మరచినన్, నే మరతునా...? |
| 75. | పశువు తొట్టి నీళ్లన్ పది దోసిళ్ళ త్రాగి బ్రతికిన నాకు - ఈనాడు నివాళులిత్తురే !<br>గ్రామ సూకరంబు లంచు - నే నానాడే మిమ్ములన్ గుంట త్రొక్కిన మీ జీవితంబులు<br>నేడు కంటపడంగా చచ్చి ఉందురే...! |

| | |
|---|---|
| 76. | లెక్కకు రాని యోచన యేల చేసెదవు - నీ వెనుకకు తిరిగి చూడు — మీరానాడు<br>గ్రామ బహిష్కరణ గావించిన ఆ సాయిమహాత్ముడను నేనే సుమా....! |
| 77. | మీరు చేసిన ఎగ్గులకు అగ్గగ్గ లాడక ఉగ్గుగ్గుగ పోసితి ..రంగరించి మమత మానవత మన కుల<br>ధర్మములంచు మించును ఇవి, ఇలవేల్పులై సేయుడీ ఇల నిల్పు మిమ్ము ఇష్టదేవత మూర్తులుగా....! |
| 78. | గాలికి ఏ కులం? ఆపాదించుడీ గాడిదలై మీ గొంతు గాలి లేక చచ్చెదరు, మీ ప్రాణంబులు నిలుపు<br>ఆ గాలిదేవుడు తెలుపు నా ఆజ్ఞలన్ నే నాగ్రహించిన చచ్చియుందురు ఎప్పుడో.... ! |
| 79. | ఏదిరా కులమేది? మతమేది? నారాయణుండిచ్చు గాలిని విభజించి బ్రతుక నేర్తురే? అమ్మన్ ఆలిన్ పంచుక<br>నంచుక తినెడి ఘోరమానవుల్ ఘోరాతి ఘోరఘోరములు సేయంగ చెల్లునే....! |
| 80. | నదుల సాగరంబుల వాపీ కూప తటాకములకు - మీ వరుస వచ్చెనేని తమ తమ నిధుల విధులన్<br>జలవనరుల మీ జనులకు వర్ణము, వర్గము లెంచక - పంచక నీరు వంచకా ! పంచగ నేర్చునే...! |
| 81. | నీరుకు నిప్పుకు ఏ కులమున్నదో? ఏమార్చి చెప్పక నిక్కంబు చెప్పిచూడు మయినన్, నిన్నడుగునది ఏమి<br>అమ్మకు నాన్నకు అంతర్గత బేధ వర్గముల్ పంచి వంచించెడి<br>పయోముఖ విషకుంభముల్, పల్కునా పంచ రత్నములు....! |
| 82. | ఏ మతంబు కులంబునకైనన్ వర్గంబు, వర్ణంబు లెన్నైనన్<br>ఒదిగి ఉండిన రుధిర ధారలు కోసి చూచిన చివ్వున చిలుకు వర్ణం బొక్కటంచు....! |
| 83. | వర్ణము లేని నను వర్ణంబు అడిగితిరి అవర్ణుడ నేను అవని అంతర్లీనుండ,<br>నిర్గుణుండ, నిరాకారుండ నేలేని చోటేది చెప్పి చూడుము....! |
| 84. | నిప్పున్, నీళ్లన్, అణువున్, ఆకాశమున్, నల్లిన్, బల్లిన్, మదగజంబుల, సింహశార్దూలంబున్,<br>దోమన్, ఈగన్ సర్వ ప్రాణులన్ నీలో నాలో సర్వగతుల సమవర్తిని సంచరించు నాకు వర్ణంబేదో?<br>వర్గంబేదో...? |
| 85. | చెప్పుము నిముషంబు గాదు - శతాబ్దంబులు ఆలోచించిన నస్తక మస్తకం<br>మాసొంత మంటినన్ నా కంటను - కులమత మేదో యోచింప సఖ్యమా....? |
| 86. | మతమున్ మాపి మానవతన్ నిలిపి మంచిన్ చెప్పవచ్చిన మానవ మూర్తినైన<br>నను పట్టక ముట్టక నాదగు మాతా పితలెవరని ఆరా దీసెదరే....! |
| 87. | పుట్టుక లేని వాడిని పుడమిని పడితి మీ కొట్టుక చచ్చెడి పుట్టుకలు మార్చ, పుణ్యపదములు చేర్చ....! |
| 88. | చెప్పెద నా మాతాపిత లెవరో ! చెవులొగ్గి వినుడి ఈనాడైనన్ ఏనాడైనన్ వినినన్ వినకున్నన్<br>నా వర్ణము నా వర్గము నా తల్లిదండ్రి ఎవరో చెప్ప ఆ బ్రహ్మ దిగిరాడు భువికి ! చెప్పలేరెవ్వరున్..! |
| 89. | ఎందుకు అడుగు చెప్పను ఆ విధాత ఎక్కడ లేడు? నీ ముందు నిలబడి<br>ఈ సూక్తులు చెప్ప సాయినాథుండు, దిగివచ్చిన విధాత కాదా...? |

| | |
|---|---|
| 90. | పుట్టిన నాడే గ్రోలిన తల్లిపాల ధారల తత్వము విస్మరించి నీ ఆత్మతత్వము బాసి<br>సచ్చిదానంద ధామమునకు చేరగలేని ఆత్మేతర వ్యసన లాలసల కూరుకు పోయిన అజ్ఞానపు ఊబిలో నిను<br>కమ్మిన మాయ తెరల ఎవరనుకుంటివో? సాక్షాత్ నా మాత ఆ మాయాదేవియే...! |
| 91. | నీనొసటి వ్రాతలు చేతిగీతలు వ్రాసి జన్మ జన్మాల జన్మ దాయకంబులైన ధర్మార్థములు, కామము కమ్మిన మీ<br>కన్నుల తెరపింప సమర్థుడౌ ఆ విధాత, కమలసంభవుడు, విరించి, సాక్షాత్తు<br>వాడు నా తండ్రి బ్రహ్మ, కను బ్రహ్మను పరబ్రహ్మ మందు కనువిప్పు కలిగితే....! |
| 92. | ఔరా ! ఎంచెదెవా ! నేనెవరో? వర్ణించెదవా నా వర్ణము, వర్ణము లేని<br>ఆది అవతార శేష శయనుండ ఏ వర్ణము, వర్ణమునకు చెందెదనో చెప్పంగలవా..? |
| 93. | నరుడై వచ్చి మిము మెచ్చి మీలో కలిసి, మీలో ఒకడై కష్టసుఖముల్ అరసి పాలింప వచ్చితి, పాలకడలి<br>వదలి పట్టెదవా నా పాదములు, కాదనక ఇచ్చెద కైవల్య పదము....! |
| 94. | కోర్కెల కల్పతరువై కామితముల్ తీర్తున్ మీ కర్మముల్ ఎంత చేసినన్ నా కాళ్ళను పట్టిన కడందాక<br>ఈదించెద భవ సాగరమును జన్మరాహిత్యము కలిగించెదనని చెప్పినందుకే పట్టుబడితి....! |
| 95. | ఔరా ! పండ్లు నిండిన ఫలవృక్షముపై ఏ పగిదిని రాళ్ల రువ్వినన్<br>అది భరించి ఫలిత మొసగదే కన్నుల ముందర నిలిచిన కామధేనువై....! |
| 96. | నన్ను అన్యుని చేయగా నేను మెత్తునే అసమానతను అలుపు నంది అందింతు మీకు<br>సర్వ సమానత్వ సౌభాతృత్వమును నీ సమానుడై పరికింపక వచ్చిన పరమేశున్ నే కాదా..? |
| 97. | పరిపూర్ణత లేక పరిపరి విధముల నా పుట్టుక నెత్తి పుడమిని పుల్లలు పెట్ట నే సందిత్తునా !<br>సంధాన కర్తన్ నలుసువై అలుసుగా తలచి అన్యుడవైతివని పుట్టగతులుండునా ..?<br>పుట్టపురుగువై పుట్టెదవు పొమ్ము నీ పురిటి కంపు తీరునందాకన్....! |
| 98. | నెత్తిన కొట్టుకొందువే నాదగు పుట్టుక నెత్తిన పెట్టుకొని మోసిన ఆ వసుదేవునకున్ తగ్గ నరుడువా, నరుడని<br>ఎంచిన అది ఎన్నో వంతో? అది నరుని పదమును కించ పరచుటే సుమీ....! |
| 99. | కించిత్తైన జ్ఞానము లేని అజ్ఞానము అఖిలాండ జ్యోతి ! నా పుట్టుక చూతువే?<br>నీ మూర్ఖపు పోకడలు మాని పురుషోత్తముని కూడు పరిపూర్ణత నందిన నాడే కాంతువు<br>నందాక తొలగు నా కనుల ముందర, ఇత్తులే కామితార్థములు....! |
| 100. | ఇచ్చెద కామితార్థంబుల నని కదలి వచ్చితివా, నా పుట్టుకను అరయ !<br>పిలిచితినని వెదికెదవేల, మాని వెర్రి చూపులు వెదుకుము నీలో జ్ఞాన జ్యోతులు....! |
| 101. | మహిని కొమ్మలు రెమ్మలు నావగు నానా రూపములు..అజ్ఞానాంబుధి దాటించు ఓడలు, నన్నరయ నీవెంత<br>వాడవు, నీ కన్నుల కమ్మిన కావరంబు దింపిన నాడే, శరణన్న నేనిత్తు<br>నా దివ్య పదంబుల్, దివ్య దర్శనంబున్, దివ్య ధామంబున్....! |

| | |
|---|---|
| 102. | చిక్కెద ననుకుంటివా మీ చిల్లర మనుషులకు, చిక్కులు తీర్చగవచ్చి మీ చెంతన సుంతలు ప్రొద్దులు<br>పుచ్చినందుకే వచ్చినవా మీకు ఇంత వింత ఆలోచనలు వచ్చినందుకే మీ మతులకు నే రోతగ నైతి.! |
| 103. | భవ జలధిని పడి మునిగిన మీ రోదనలు మిన్నునంట - నా కనుల కాంచి<br>అనన్య ప్రేమల మిమ్మొకదరిని చేర్చగ వచ్చిన - శ్రీ మన్నారాయణుని చిన్మయరూపుని<br>చిరచిరలాడించిరే - తెచ్చుకొంటిరే మీకై మీరు మీనెత్తిన చేతులు....! |
| 104. | లోకలోకాలకు, యక్ష, గంధర్వ, సురగణములకు చిక్కని నేను - చిక్కితి మీ చేతులకు ముదమున, ముద్దుల<br>తనయులంచు - నిలచితినే నీ సాయిమాతనై మమకారంబున మరచితివేమో<br>మన్నించుమని అడుగ శ్రీమన్నారాయణుడనై నేను క్షమించుదు....! |
| 105. | చిక్కలేదేనాడు, నాడు అనంత ప్రేమల నిష్కపటరాశియై<br>వెలుగొందిన యశోదప్రేమల వాహిని, నా తల్లి యశోదకున్ నా కృష్ణావతారంబున....! |
| 106. | రోటగట్టిన అలసి కన్నీట తిరిగిన - ఆ కమనీయ సౌందర్య రాశి..నా తల్లికిన్ చిక్కితి నొక<br>ఐదు క్షణముల్ ఇంతకింతటి జన్మలు వేలకు వేలు జన్మలు ఎత్తినన్ అందలేరు ఈ నందనందనుని..! |
| 107. | చిక్కంగ లేదు శ్రీపతినైనా కాని శ్రీచేత - చిక్కంగ లేదు ఋషుల వేల్పుల చేతలన్<br>చిక్కంగ నే వచ్చితి తల్లి ప్రేమకు తలవంచితి - చిక్కి పోయిన నీ బ్రతుకుల తలచితి ఆనాడే....! |
| 108. | అజ్ఞాన నిరక్షర కుక్షులన్ దిక్కులు లేని - పక్షులన్ చేయలేక తనువున్ తరలించితి<br>నీ దరి ప్రేమానురాగములు పంచగ - సాయిమాతనై నిలచిన కారణంబునే....! |
| 109. | ఇంతటి నీతుల, నిధుల సాయిగీతలు పంచితి, పంచాక్షరిగా పంచామృత పానముచేయ<br>తరింతువు కాదే ధరన్, ప్రక్కకు త్రోయ నిను పాలించను ఆలించను, ఆదిదేవుడనే చెప్పుచుంటి....! |
| 110. | రారెవరు తనయా రమ్మని కూరిమి పిలిచి చెప్ప - బ్రతుకు సరిదిద్దగల సాయిప్రేమామృత పానము<br>గ్రోలకున్న తరుణము రానేరాదు — బ్రతుకుదువు ధరణిని కుక్కముట్టిన కుండై<br>పునర్జన్మల నెత్తుచు పడియుండుము పాకుడు బండై....! |
| 111. | చిక్కక ఎవరి చేతులకు - చిక్కితి మీ చెంత మీ చిక్కులు దీర్ప చిక్కితి నేను —<br>నే నలనాటి నుండియే ప్రేమానురాగముల కట్టుంబడితిని:<br>చిక్కెద ఎల్లవేళల నేను భక్తుండవై భవముక్తుండవై దరిచేరిన దర్శనమిత్తు....! |
| 112. | గరికపోచవైనా ఏమి? ఇసుకరేణువైనా ఏమి భగవత్ భక్తుండవేనిన్<br>దర్భ ముక్కల పగిది తలెత్తుక తిరుగు భగవన్నామపానమును సేయ నిరంతరము....! |
| 113. | అడుగడుగున తులసి వనంబు మీ మదిని నిల్ప - ఆది పెల్లనుచు గంజాయిని పీల్చి<br>గరికపోచల బ్రతుకున - అక్కర లేని సంగతులు అక్కర అనుకుని బ్రతికిన బ్రతుకులు<br>ఏ సోదికిన్ ఎక్కక పగిలెదరు పచ్చికుండలై, కలిసెదరు మట్టిలో....! |

| | |
|---|---|
| 114. | తేటి అయినన్ భగవత్పాద జలజమకరందము గ్రోలంగవచ్చు - మేటివై మీ బ్రతుకుల్<br>ఏపాటి చేయు, మంచిగా వింటే - మందాకిని సలిలములు, గీతామృత పానముల్ నీ నోటంబోయ<br>ఔషధమంచు గ్రక్కున కక్కిన నే నేమందు, తరింతువే నీవు....! |
| 115. | ఇంకెన్ని జన్మలెత్తినన్ — వంకర బ్రతుకులు మాని<br>ఓంకారమున రమించు — శ్రమించు నవభక్తి విధానములన్....! |
| 116. | నేనెవ్వరి వాడనంచు ఎందు కేడ్చెదవు? ఏ ఒక్కరికో చెందన్<br>నీవు పరిపూర్ణుడ వైతే అందరి యందు నుండు నేను కాదా<br>గంగాతరంగిణిని పవిత్రస్నానమును చేసి చేరుము, పరిపూర్ణ మానవా....! |
| 117. | పది జన్మల ఏల ఎత్తవలె? ఈ లీలన నేలబడ పొరలి పొగిలి<br>ఎత్తినన్ ఏ క్షేమంబు నున్నదే ! మించినది ఏమున్నది ఇప్పుడైన? |
| 118 | సర్వస్వ శరణాగతి అని వచ్చిన - క్షమింతు, నే క్షమింతు, నీ సాయిమాతనై |

(5) (15-09; పదిహేడవ రోజు)

| | |
|---|---|
| 119. | కలిమిని కలిగిన నేనే కర్మల కాలదన్నంగ వచ్చునే — చిప్ప చేతనిడి ఇంటింటికి<br>ముద్దముద్దకు తిరిగితి కర్మంబు అనుభవించితి మీకు ఆచరణీయ మవునందుటకే.... |
| 120. | సిరులు కలిగిన కలుగు గాక చిమ్మని చీకటి అజ్ఞానము అంధకారపు రాత్రిన్<br>కర్మలు కరిగిన గాదే మీ గతులు సద్గతులంద కాలమొందెదరు....! |
| 121. | అవతరించిన అవతారంబులందు పరమాత్మ నైన నేనే పరమ కర్మలన్<br>కాలము దప్పక అనుభవించితి మీకు చెప్పుటకే సుమా....! |
| 122. | ఆహో ! ఆ విధాతనైన విధి తప్పించుకొన లేడంచు ..చెప్పకనే మీకు నే చెప్పిన రీతులవి, చెప్పిన వినవో....! |
| 123. | చెప్పుల కొట్టగవచ్చు, చెవిని పెట్టక తిరిగెదవేని? నీ చెంతన చేరి చింతలు తీర్చ నింత బ్రతిమాలెద<br>ఇంతల కింతలు నే చెప్పిన నీతుల్ మాటలు వింతలంచు విననేర్వని చెనటివైతివే....! |
| 124. | భగవంతుడైనన్ పలుభంగుల భంగపడితి, ఏ భంగిన మీ బ్రతుకులు దిద్దు కొనంగ నేర్తురు<br>సరిదిద్దగరాని మీ గీతలు సరిదిద్దగ దిగివచ్చిన ఆ విధాతన్, మీ సాయిపరమాత్మన్....! |
| 125. | కాయము ఉన్నదేని కర్మలందుట తప్పదు కలిన్, సత్కర్మల..<br>సత్యమతివై ఆచరించిన, సరగున చేరెదవు సరసిజాక్షున్..! |
| 126. | కర్మంచు నేద్వగనేల కమలాకాంతుడైన కాయము అందగ కర్మ తప్పించుకొనగ తనువు తరలివచ్చె<br>తప్పని మీ కర్మలు తప్పించుట తప్పని నా తనువున్ కర్మలంది చేతన్ చెప్పె....! |

| | |
|---|---|
| 127. | కర్మల యందు సకర్మల అకర్మల - నిర్లిప్తత ఇష్టత అనిష్టత జ్ఞాని అజ్ఞాని<br>వేరు వేరు వేరును కాండము నాసాంతము తెలిసి ఆచరించినవాడే కాడొకో నిజమానవుడు....! |
| 128. | యజ్ఞయాగాది క్రతువుల్ ఆనాటి ఋషుల్ యజ్ఞభాగముల్ - ఆయా దేవతల కందంగ<br>సంతుష్టాంత రంగులై - పుణ్యఫలములన్ జీవుల కందింతురు ముక్కోటి దేవతల్....! |
| 129. | యజ్ఞఫలమున్ సమానత సరిజూసి పుణ్యఫలంబందు మానవత దృష్టిని పంచిన<br>సృష్టికి పుష్టిని కలగ  సంతుష్టులై సంచరించిరే ధర్మమున...! |
| 130. | సృష్టిని క్రతువులన్ ఆనాటి యతులు సద్గతుల్ కాన జగతి ధర్మమున్ వర్ధిల్లగ<br>జగన్నాథుడు సంతసింప జగము క్షేమం బరసి నిక్షేపంబుగ అక్షయ మూర్తుల నందెడి నరులు....! |
| 131. | ఆనాడు యజ్ఞఫలముల్ నల్గురికి పంచి పదిమంది మంచిని పదికాలముల్ నిల్పిరి సజ్జనుల్,<br>ఏరేరి ఏరేరి ఏరిఏరి చూచినన్, పదిమంది మంచి నోర్చు మనుషులు<br>నూటికి నొక్కరైన ఈనాడు మిగిలిరే.... ? |
| 132. | పుష్టిగ నిల్వలేరు, సంతుష్టిగా పెట్టగలేరు పుచ్చు, చచ్చు, తప్ప, తాలు సరుకులు<br>మీ పొట్టకై, మీ బట్టకై పెట్టనేడ్చెదరు ఎదుట వారికి పెట్టనేర్తురే ఈ ఘోర కలిన్.. ? |
| 133. | కను కను కమలాకాంతున్ కడు చిత్ర విచిత్ర లీలల్, ఆ పాలకడలిని పవళించిన విష్ణుమూర్తినే !<br>ఆ పాలకోసమై గొల్లల ఇళ్ళ కుండల పట్టి, దొంగిలించి, నా నెచ్చెలులకు కూరిమి పంచితి కృష్ణావతారమున<br>ద్రావన్ ..పాలులేకనే, తప్పదు కర్మమంచు కాయము కల్గినందుకే....! |
| 134. | కల్గిన కల్లో గంజో, కడు సంతసంబున - నల్గురుకి పంచ, చెప్పక చేసి చూపితి,<br>నా చేతల్ రాతల్ చెప్పను - నీకు వేదాంగవేదముల్ నీబోటి అజ్ఞులను విజ్ఞత కల్గించవచ్చుగదా...! |
| 135. | నే నూరిపోసిన వేదాంతముల్ నీ నోట బడ అంతంబాయ వేదముల్,<br>ఇక నీ నోటికి నా నీతుల్ నట్టేట పోసిన రీతుల్ |
| 136. | చిప్ప చేతంబట్టి — చినిగిన ఆంగి - చేత పటకా — కాలికి చెప్పైనా లేక నింటింటికి దిరిగి తిరిగి<br>తిరిపెముబెట్టిన మెతుకుల్ పశు పక్షుల్ జంతు జాలముల్ మానవుల్<br>అంచు నెంచక సరిపంచితిన్ నీకున్ నాచేత లర్థంబాయెనే....! |
| 137. | వ్యర్థునికెన్ని చెప్పిన అనర్థపు మాటలే ! నీటి మాటల్ గావు, నీకు కల్గిన పెట్టు పదిమందికి<br>క్రతువుల్ సేయగలేవు, పట్టెడు మెతుకుల్ పెట్టిన పరమేశ మెచ్చి, ఇచ్చు నిత్య పద కైవల్యంబునన్ |
| 138. | నిత్యాగ్ని హోత్రుడంచు నిముష నిముషంబునను - పీల్చిన నీ చుట్ట సిగిరెట్లు నిల్పునే<br>భువిపొగని కమ్మి యుక్కిరి బిక్కిరి - చేయ చెప్పంగ రాని రోగమునంట నీ చేతన గోల్పోయి, ఘోరున<br>ఏడ్తు కాంతువే ఆ చైతన్య మూర్తిన్...! |

| | |
|---|---|
| 139. | కాలము గాదు యజ్ఞముల్ యాగముల్ నీ వేమి చేతు వంచు నా ధునిన్ నిరంతరము నిల్పి<br>నీ పాపముల్ పడవైచి దహించితి నిత్యాగ్ని హోత్రినై....! |
| 140. | నాదగు చర్యలకు అర్ధము గోచరించెనా ! పెడార్థములు తీయక అనర్థముగ కాలము వ్యర్థపుచ్చకు<br>నా ద్వారక రాగా, నాలుగు ద్వారములు తెరచితి నానా విధ నరజాతి మానవులకు<br>సమత మమత పంచితి - కలియుదువేని, ఇది కలియుగ వైకుంఠము నీ కన్నుల ముందర....! |
| 141. | ప్రకృతిని సంరక్షించుమని మీకిచ్చున్ సర్వ సంపదల్ ప్రకృతి మాత ఒడిలో పెరుగు తనయుల్ మీరు,<br>ప్రకృతిన్ గణ ప్రవృత్తులు వృత్తుల్ ప్రకృతియందు<br>సత్పురుషులై మీ మీ చర్యల మీ మీ గుణములు వర్ధిల్లు....! |
| 142. | ప్రకృతిని రచించిన నేను, నారు నీరు పోసి నేనే పెంచుదు నారాయణ మూర్తియై<br>నాదగు వారసుల్ నా తనయుల్, నా గుణముల్ పరికించుకొనంగ<br>నీరు నారు మీచే పోయించితి, అది నా ప్రయత్నం బనకే....! |
| 143. | ఒకింత కల్గిన భగవదర్పితమంచు, భగవంతునికి ఇలవేల్పుల పితృదేవతల నర్చించి<br>అర్పింతువేని, ఇంతనొకింత నీ కిచ్చుటగాక కల్గింతురులే మోక్షప్రాప్తుల్....! |
| 144. | నదీ నద సాగరంబులన్ పుణ్యం బనుచు మీ విసిరిన పైసలు, పితృ పిండములు పిసరంతైనన్<br>తా గ్రహించునే, లోనికి వేసిన వస్తు జాలముల్ మస్తున తరంగములు ఒడ్డున పడనెట్టున్,<br>ఏ జంతు జాలములు ఆరగించునో... ? |
| 145. | దేవుడైనన్ చేజాపి అడిగిన నైవేద్య, మా నాల్గు ముద్దల్ నీ నోటం బెట్ట<br>నొక పంటికి ఒక పలుకై వచ్చునంచు తలచెడి మీరు<br>నన్నొక దిష్టి బొమ్మగ తీర్చి పంచభక్ష్య భోజన పరమాన్నమ్ముల్<br>చేయింజాపి మీ నోటన్ పెట్టిన బుద్ధుల్, నాకున్ తెలియదే....! |
| 146. | నోరుదెరచి నే అడిగిన లేదులేదంచు ఏనాడో పలికెదరు మీ నరులు పరులై<br>ఇచ్చి పుచ్చు కొనుట నేర్ప మీ కర్మము కరుగంగ ధర్మముల్ ఆచరింపగ నేర్పగ నానా ప్రవృత్తులన్<br>భగవదర్పిత సేయగలరంచు చేసిన కట్టడులే గాని, కోట్లాది ప్రాణులకున్ పెట్టగ నేర్చిన<br>నాకున్ దినగనున్నదే మిము తిరిపెంబెత్తన్....! |
| 147. | కనుకన్ భక్తిన్ మెచ్చి, ఆశమీర ఎంగిలి ఇష్టత నారగించితిన్, కష్టంబైన నే చెప్ప అయిష్టతన్<br>మీరిచ్చు నావకాయ పిండివంటల్ ముట్టన్ గాక ముట్టన్, మక్కువ నిచ్చిన పిడికెడు మెతుకులకున్,<br>పిడికెడు మెతుకుల్ గ్రహించుదు సద్గతులను గ్రహించుటకే....! |
| 148. | కనుకన్ భారముల్ తప్పవు ఇష్టమయిష్టత కల్గించు కొనక సర్వ కార్యముల భగవదర్పితమంచు,<br>నీ జీవిత మిచ్చినందుకున్, కృతజ్ఞతన్ తెల్పి బ్రతుకు....! |

| | |
|---|---|
| 149. | కర్మల సేయకుండిన కాయము కృశింప చేసిన<br>సర్వము కమలాకాంతు నందున్ ముక్కు మూసుకొనంగ పదింతల ముప్పు వచ్చున్....! |
| 150. | అన్నగత ప్రాణివి కావో? ఆత్మను ఆకలి కల్లాడించ ఆత్మసంధాన యోగంబు<br>ఏ కరమున నీకు కల్గు నీ ఆత్మ ముక్తి కోరునందాక కాయము పెంచుట తప్పదు....! |
| 151. | ఆకలి తీర్చుట నీకున్న బంధ సంబంధ ఋణంబు తీర్చున్ ఋణ గ్రస్తుడివి కాక తీర్చు,<br>రక్తిని పెంచుకొనంగ నా ఉపవాక్యంబుల, ఉపదేశాలన్ వింటివేని అడుగంట మునగక విరక్తిన్<br>సర్వము త్యజించక కర్మల మునగక నీ ధర్మముల సేయుము....! |
| 152. | రక్తి చేసిన ఫలమెట్లో, విరాగివై విరక్తిన్ నీ మనము నందినన్, నిర్లిప్తతను చేసిన కర్మల ఫలమంతన్ మీకు<br>అందదు సాక్షాత్ శ్రీమన్నారాయణుండే కర్తయై స్వీకరించి మోక్షంబిచ్చున్....! |
| 153. | రక్తిం జేసిన కర్మ ఫలమున్, నిరాసక్తతన్ చేసిన ఫలమున్ - ఒక పగిదిగ నిచ్చు ఫలంబులన్ మొక్షాపేక్ష<br>రహితుండవై - సర్వము జగన్నాథుడంచు నాపై నిడి చేసేటి కర్మలకున్<br>జగన్నాథుండనై నీ జీవిత రథంబున్ నడిపింతున్....! |
| 154. | ఇచ్చిన పుచ్చుకొనుట అనాది పురుషునుండియె వచ్చి నందుకే — నీకు నచ్చినందుకే<br>నాకు పిడికెడు ధాన్యమున్ ముష్టిగ పెట్టిన పుట్ల కొలది మీ గాదెల నింపుదునంచు ఆశన్<br>వ్యాపారముల్ చేతురు, నరుల మానసముల్ నాకు తెలియదే...? |
| 155. | మీ చేతలకు వాతలు పెట్టినట్లు చేసెద చెప్పి చూపింప నాకు పనియేమన్న..ఫలాపేక్ష రహితుండవై మీ మీ<br>పనుల్ మీ ధర్మముల్ భగవదర్పితమంచు చేయుడి..మరొక్కమారు చెప్పెద ధర్మమున్ జగతి నడిపించుటకై! |
| 156. | దేవతల దేవుళ్లన్ ప్రకృతిని ఇవ్వు ఇవ్వంచు పీక్కుని తినగ పీల్చుటకు గాలైన మిగులునే<br>సర్వదేవతల, సర్వజీవులకు సమవర్తివై ఏ పిసరంతైన పెట్టినన్,<br>ఇంతకు పదింతలై పుణ్యఫలముల నొసగున్....! |
| 157. | బ్రతుకు మంచమైన నాలుగు కాళ్లన్ - ధర్మంబను బలమున నిల్పిన గాదే, నీదగు బరువు భరించున్<br>నీ బరువు భరించ కోళ్ళున్నన్ ఆ మంచపు కోళ్లు బలియంబన<br>నిను మోసుక యుంచుట నీ భాధ్యత సుమ్మీ....! |
| 158. | కనుక కనుకను ధర్మమున్ పాలింప సత్ కర్మముల్ చేసితివేని ఆ<br>ధర్మమే రక్షించు నిన్ను : ఆ ధర్మము నీవు సంరక్షింపన్ ధర్మో రక్షతి రక్షితః |

(6) (16-09; పద్దెనిమిదవ రోజు)

| | |
|---|---|
| 159. | కల్పాంతరము జీవించు ఆ దేవతలకైనన్ తప్పదు కర్మానుచరణం..కాలము వెళ్ళ దారికాచి<br>కర్మలకై పుట్టు మానవుడు కర్మల్ సేయక తప్పదు..<br>చేసెదవేని అవి పాపకర్మల్ గాక, అందుము ఉత్తమ జన్మ....! |
| 160. | ఈ కల్పము సృష్టించె ప్రజాపతి, ఆ బ్రహ్మ ప్రజలను యజ్ఞకుండము<br>సహితంబుగ యజ్ఞ యాగాదులన్, ఆ వేల్పులన్ సంతృప్తుల్ చేయుడీ అనుచున్....! |
| 161. | ఆ దేవతల్ మీ యజ్ఞయాగాదులన్ - పూజార్చనల్ అందంగ తృప్తులై<br>మానవ సంక్షేమము కొరకు వరంబులివ్వ మానవుల్ క్షేమంబైరి జగతిన్....! |
| 162. | యజ్ఞమున - యజ్ఞ యాగఫలముల్ ఆయా దేవతల నైవేద్య మిడగన్ మిగులు<br>అన్నపు రాసులన్న జ్ఞానమనుచు నల్గురు పంచుక తిన పాప సంచితముల్ కరిగి క్షేమంగనిరి....! |
| 163. | కాలమా, ఇది ధర్మకాలము కాదు కదులుచున్నదే కలి బహుకర్కశమనుచున్<br>కాసుల కనగ యజ్ఞం బవును కన్నపిల్లలకు కడుపున పెట్ట అది యొక యాగమే....! |
| 164. | అగమా బ్రతుకు - అర్థంబులు లేక - ఆ ఆథానికై వేలు అహంకారపు పనుల్<br>అన్యాయార్జితముల్ పాపముల్ - మూసి, మూటలు మోసి సంపాదించిరే....! |
| 165. | యజ్ఞంబేల? యాగంబేల? యాగఫలంబునేల? ఈ లీల, ఈ నేల<br>నేనెంత చెప్పినన్ వింతల్ కందువే గాని కనగలవే.... ! |
| 166. | నాడు దేశక్షేమంబునకై యజ్ఞయాగ ఫలంబుల్ చేసిరి రాజుల్<br>రోజులు రోజులు బ్రాహ్మణుల నోట బ్రహ్మ వేదమై పల్కెన్....! |
| 167. | యజ్ఞఫలముల్ ఏ ఒక్కరున్ సార్థకత నిండ నొక్క రారగింపగన్<br>తమ తమ వారనకాని తామందరై అందరికిన్ అందరుగ పంచిరి దేశ సంక్షేమ క్షేమమూర్తులై....! |
| 168. | ఈనాడున్ తమ పొట్టల నిండుట యాగంబే ! ఏ ఒక్కరిన్ ఏ ఒక్క మెతుకైనన్ పంచగ ఇచ్ఛగింతురే ..ఆనాటి పంచవేదముల్ నేర్పిన నేర్చెదరు గాక .. పంచుదురే పదిమందికి పాపముల్ గాక పంచభక్ష్య పరమాన్నముల్....! |
| 169. | కాలము మారే ! కాలము ననుసరించి కులధర్మముల్ కార్యాచరణముల్ మారెను<br>మారగ లేనిది ఆ మందరగిరిధారుని సృష్టి ఒక్కటె....! |
| 170. | సుంతైనన్ నా సుద్దుల్ చెవిన్ పెట్ట వింటి, విని సులువుగా మార్గముల్ చెప్పంగ<br>నీ గురువుకు గురువౌ సద్గురువునే - సాయినాథుని బోధనల్ విని తరించుమా....! |

| | |
|---|---|
| 171. | అందాల నిండ — అన్నము వండి వార్చి అందరకు — పంచభక్ష్య పరమాన్నముల్<br>ఆకుల్ వేసి వడ్డించు దాతవు కమ్మని నే చెప్పగ లేదు, నీ సరియాడగ — సాయిమాతగా....! |
| 172. | కలి ధర్మముల్ చెప్పితి, జవదాటవని నా సాయిగీతన్ కలిగిన గంజి మెతుకుల నైనన్<br>భగవదర్పిత మనుచున్ అగ్నికిన్, ఒక ముద్ద, అతిథికి నొక ముద్దన్....! |
| 173. | ఆకలిగొన్న ఏ ప్రాణి - నీ ముంగిట కేతెంచిన మూడు మెతుకుల్<br>ముదమున పెట్టి, మిగిలిన ముద్దన్ నీ వారగించినన్ - నూరుకోట్ల యజ్ఞ ఫలంబున్ వచ్చునే....! |
| 174. | వచ్చెదవేల నీకిచ్చగింపని పలుకు - నే చెప్పితి ననుచు ఆ కటకట<br>నీ పంటికింద పలుగు రాయింగొరక - పంటికి కొరుకుడు పడని సత్యముల్ - చేయగాని<br>అసాధారణత చెప్పితినని ఏడ్చెదవేల...? |
| 175. | నీ పాప సంచితముల్ కరుగంగ కలిన్, ఆకలిన్ పడ కరగని పాపముల్ కాక,<br>మరికొన్ని కర్మములపడ నీ జన్మల్ - తరించు లేక తరతరముల్ వెనుకకు పడిపోవుదంచున్<br>తరలించన్ తేలిక మార్గము చెప్పితి....! |
| 176. | తల ఊచుట కాదు, తల వంచి నీ తప్పున్ - విప్పిచెప్పితివేని తక్కువ చేయన్<br>తరించు మార్గము మరింత కరతలామలకముగ - మథించి చెప్పెద, నెచ్చెలి వంచున్....! |
| 177. | పుణ్యము చేయకున్నన్, మీ పుట్టుక ధన్యత నొంద మార్గముల్ మరి చెప్పెద లోకువ చేయనంటివేని<br>పుట్టిన నాటినుండి కర్మసన్యాసి వవుదువేని..నీ కర్మల్ కరుగుటే గాక కాంచంగలవు ఆ<br>కమలాకాంతున్....! |
| 178. | ఏ కర్మల ఆసక్తి లేక ఆ కర్మ ఫలంబులకు ఆ విధాతన్ కర్తగ చేసి<br>ధర్మంబుల చేసితి వేని జననామోదితుడవై జన్మము తరియింప తేలిక మార్గమా....! |
| 179. | జ్ఞానివనుచు అహంకరించి అజ్ఞానమున ఏ కర్మల సేయక .. ఆ ఇంద్రియముల<br>విషయభోగ వాసనల అంటగనీక అంటగట్టినన్ అవుదువే అసలైన అహంకారివిన్....! |
| 180. | జ్ఞానివటంచు — గడ్డంబులు పెంచి అన్నంబులు మాని — ఆడంబరమున డప్పులు కొట్టుకొనంగ<br>కావే నాటికి జ్ఞానివి — కావవి జ్ఞానమార్గముల్....! |
| 181. | పైపైకి నీ వాంఛల నణచి ఆ యతి వేషముల్ వేసిన కర్మంబుల పడ్డ నీ శరీరము<br>కర్మంబున కరగదీయగ లేక కర్మమై నిలుచు, ధర్మము గాదే....! |
| 182. | కట్టిన నీ ఇంద్రియములు మనసును ఆకట్టగలేవే ! ప్రతి క్షణమున్<br>దరికిన్ చేరగలేని ఆ విషయ సౌఖ్యములకై పరితపించు గాదే....! |

| | |
|---|---|
| 183. | నీ మనంబు ఆ మదన మోహనునిపై నుంచుమా, ఏ క్షణమైనన్ అజ్ఞానము కమ్మిన<br>ఆ జీవుడు నీ కాయంబున జొచ్చి, కామితముల్ తీర్చ కొనంగ నెంచు,<br>నీ కర్మల్ కట్టంగట్ట, ఆ జీవుని నోటంగట్ట మనసున్ పెట్టంగ నేర్తువే....! |
| 184. | కనకన్ అద్దమునకు మకిలిపట్టని రీతిన్ మనసుకు వాంఛల<br>ఆసక్తి పెంచక నిరాసక్తిన కర్మల సేయుము ఏ కర్మలున్....! |
| 185. | కనుకన్ జ్ఞానయోగ మార్గము కంటెన్ నిరాసక్తతన్ కర్మయోగ మార్గములే మిన్న<br>ఎన్నన్ నీ వంటికి సరిపడు సులభతర ప్రయోగముల్....! |
| 186. | నీ సుందర సుమనోహర వనమందు ఏకాంతతను ముక్కు మూసుకున్న మునివైనన్<br>నీ నాసిక అఘ్రాణించు ఆయా సౌరభముల్ మనసు నా మనోమోహిని పాదాక్రాంత సేతువేమి,<br>అట్టడివిన, చిట్టడివిన, గండశిలలున్, కొండ శిఖరముల నదీనద తరంగంబులన్,<br>సమస్త ప్రదేశములన్ ఆ వంశీమోహనుని మురళీ రవంబుల్ విన్పించినన్<br>మనమంత పరవశము కావింతునే....! |

ౠ ౠ ౠ